తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

సంపుటి :04 సంచిక : 337 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ మంగళవారం 01-07-2025 పేజీలు 06










అమరావతిలో

# క్వాంటమ్ పార్క్..

## ఏపీని టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

విజయవాడలో క్వాంటమ్ వ్యాలీపై జాతీయ స్థాయి వర్క్‌షాప్

అమరావతిలో క్వాంటమ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటన

ప్రభుత్వంతో చేతులు కలపనున్న టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ

భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపు

అధునాతన టెక్ కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం

రాజధాని అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భవిష్యత్ టెక్నాలజీగా భావిస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో అమరావతిలో క్వాంటమ్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభుత్వంతో కలిసి ఈ బృహత్తర ప్రాజెక్టులో పాలుపంచుకునేందుకు టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలు ముందుకు రావడం విశేషం. విజయవాడలోని ఓ హెూటల్‌లో



2

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 'క్వాంటమ్ వ్యాలీ' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించింది.

# లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ

-ఫెమా కేసులో ఈడీ విధించిన జరిమానాపై పిటిషన్

-రూ.10.65 కోట్ల ఫైన్‌ను బీసీసీఐ చెల్లించాలని అభ్యర్థన

-లలిత్ మోదీ పిటిషన్‌ను కొట్టివేసిన అత్యున్నత న్యాయస్థానం

-ఇప్పటికే బాంబే హైకోర్టులోనూ ఎదురైన భంగపాటు

-చట్ట ప్రకారం తనను తాను రక్షించుకోవచ్చన్న ధర్మాసనం

ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది. ఫెమా (విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం) నిబంధనల ఉల్లంఘన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనకు విధించిన జరిమానాను బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. దీంతో ఆ జరిమానా భారం లలిత్ మోదీపైనే పడింది.

**అసలేం జరిగింది?**

ఐపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో ఫెమా నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణలపై లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించింది. అయితే, ఈ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని కోరుతూ ఆయన గతేడాది డిసెంబర్‌లో మొదట బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తాను ఐపీఎల్ పాలకమండలికి ఛైర్మన్‌గా అధికారిక హెూదాలో ఉన్నప్పుడు ఈ వ్యవహారం జరిగిందని, బీసీసీఐ నిబంధనల ప్రకారం సంస్థ ప్రతినిధులు ఎదుర్కొనే చట్టపరమైన ఖర్చులను సంస్థే భరించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

2



# అమెరికాలో రెమిటెన్స్ పన్నుపై ప్రవాస భారతీయులకు ఊరట

-తొలుత ప్రతిపాదించిన 5 శాతం పన్నును 1 శాతానికి తగ్గింపు

-బ్యాంక్, క్రెడిట్/డెబిట్ కార్డు లావాదేవీలకు పూర్తి మినహాయింపు



# ఏపీ కేంద్రంగా క్వాంటమ్ టెక్నాలజీ విప్లవం

అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం

50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి

చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ

అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో మంత్రి నారా లోకేశ్

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హెూటల్ లో నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది.

2



# గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది:

- మంత్రి నారాయణ



# మద్యం కేసు.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

-చెవిరెడ్డితో పాటు వెంకటేశ్ నాయుడు పోలీస్ కస్టడీ

-విచారణ కోసం జులై 1 నుంచి 3 వరకు కోర్టు అనుమతి

-ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీసుల విచారణ

ఇదే కేసులో చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ



2

# జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

2

-ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ పోటీల్లో గెలిచిన వారికి బహుమతి

-రాష్ట్రానికి చెందిన 15 మంది క్రీడాకారులకు లబ్ధి -మొత్తం రూ.91.75 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు

-ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిధుల విడుదల

రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది.

# మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది:

జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

-చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల

-కాంగ్రెస్ లోకి రావాలంటూ నేతలు, యువతకు సూచన

-రాహుల్ ప్రధాని అయితే విభజన హామీలు అమలవుతాయని వ్యాఖ్య



2

# ఏపీ కేంద్రంగా క్వాంటమ్ టెక్నాలజీ విప్లవం

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తాం

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం.

ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్వాంటమ్ స్టార్ప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.

చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్వాంటమ్ కు చోటు దక్కేలా కృషిచేద్దాం.

ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది

సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్వాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీశ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో క్వాంటమ్ పార్క్

ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వంతో చేతులు కలిపిన టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాను గతంలో సీఎంగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టే సమయానికి ఐటీ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. అప్పట్లో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో సమావేశమై ఐటీ అభివృద్ధిపై చర్చించాను. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ హబ్‌గా ఎదుగుతుందని తాను ఆనాడే చెప్పానని అన్నారు. అమరావతిని కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాజధాని ప్రాంతానికి ఇప్పటికే అనేక ఐటీ సంస్థలు తరలివస్తున్నాయి. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం. యువత, నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్టప్ కంపెనీలను అమరావతికి రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం" అని ఆయన వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సాంకేతికతను ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగించుకుంటామని చంద్రబాబు తెలిపారు.

# మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ

ఆయన వాదనలను బాంబే హైకోర్టు అంగీకరించలేదు. పిటిషన్‌లో పసలేదంటూ కొట్టివేయడమే కాకుండా, లలిత్ మోదీకి అదనంగా రూ.లక్ష జరిమానా కూడా విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. బాంబే హైకోర్టు తీర్పును సమర్థించింది. బీసీసీఐ జరిమానా చెల్లించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, చట్ట ప్రకారం ఈ కేసులో తనను తాను రక్షించుకునేందుకు లలిత్ మోదీకి పూర్తి హక్కు ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఐపీఎల్‌కు సారథ్యం వహించిన సమయంలో కోట్ల రూపాయల మేర ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే తీవ్ర ఆరోపణలతో లలిత్ మోదీ 2010లో దేశం విడిచి లండన్‌కు పారిపోయారు. అప్పటి నుంచి ఆయన అక్కడే తలదాచుకుంటుండగా, ఆయన్ను భారత్‌కు రప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. తాజా తీర్పుతో ఆయనకు న్యాయపరంగా మరో ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

# మద్యం కేసు.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో మరింత లోతైన విచారణ కోసం ఆయన్ను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న ఆయన కుమారుడు మోహిత్ రెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

మద్యం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు మరో నిందితుడు వెంకటేశ్ నాయుడుని మూడు రోజుల పాటు విచారించేందుకు పోలీసులకు ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. జులై 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య వీరిని పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇటీవల సిట్ అధికారులు వీరిద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జులై 1 వరకు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ముగియనుండటంతో పోలీసులు కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అంగీకరించింది. మరోవైపు ఈ కేసులో 39వ నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. తండ్రికి పోలీస్ కస్టడీ ఖరారవడం, కుమారుడికి బెయిల్ నిరాకరణ కావడంతో ఈ కేసులో చెవిరెడ్డి కుటుంబానికి న్యాయస్థానంలో ఊరట లభించలేదు. సిట్ అధికారుల కస్టడీలో విచారణ పూర్తయితే ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది

గత వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ శాఖకు చెందిన సుమారు రూ.3 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రూ.10 లక్షల కోట్ల అప్పులను ప్రజలపై మోపిందని ఆయన విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్రంలో పరిస్థితులు మళ్లీ గాడిన పడుతున్నాయని అన్నారు. "గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది. రూ.పది లక్షల కోట్ల అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అనుభవంతో పరిస్థితులు గాడిన పడుతున్నాయి. వైసీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు. నెల్లూరు నగరంలో 6.7 కిలోమీటర్ల మేర ఉన్న కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించామని, రాబోయే 15 రోజుల్లో ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు సిద్ధం చేసిన వీఆర్ హైస్కూల్‌లో సోమవారం నుంచే తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అమెరికాలో రెమిటెన్స్ పన్నుపై ప్రవాస భారతీయులకు ఊరట

అమెరికాలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రవాస భారతీయులకు ఊరట లభించింది. స్వదేశంలోని తమ కుటుంబాలకు పంపే నగదుపై (రెమిటెన్స్) విధించాలని ప్రతిపాదించిన పన్నును ప్రభుత్వం తగ్గించింది. తొలుత 5 శాతంగా ఉన్న ఈ పన్నును తాజాగా ఒక శాతానికే పరిమితం చేస్తూ ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలకమైన బిల్లు అమెరికా సెనెట్‌లో ఆమోదం పొందింది.

బ్యాంకు లావాదేవీలకు మినహాయింపు

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'లో ఈ రెమిటెన్స్ పన్నును చేర్చారు. తాజా ముసాయిదా ప్రకారం, ఈ పన్నును ఒక శాతానికి తగ్గించారు. అయితే, బ్యాంక్ ఖాతాలు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల ద్వారా చేసే నగదు బదిలీలకు ఈ పన్ను నుంచి పూర్తి మినహాయింపు కల్పించడం గమనార్హం. కేవలం మనీ ఆర్డర్, క్యాషియర్ చెక్కుల వంటి మార్గాల్లో పంపే సొమ్ముకు మాత్రమే ఈ ఒక శాతం పన్ను వర్తిస్తుందని బిల్లులో స్పష్టం చేశారు.

తొలగిన ఆందోళన

వాస్తవానికి, ఈ ఏడాది మే నెలలో ఈ పన్నును తొలిసారిగా 5 శాతం చొప్పున విధించాలని ప్రతిపాదించారు. అమెరికా పౌరులు కాకుండా, హెచ్1బీ వీసాదారులు, గ్రీన్‌కార్డు హోల్డర్లు విదేశాలకు పంపే నిధులపై ఇది వర్తిస్తుందని పేర్కొనడంతో ప్రవాస భారతీయుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఈ నిర్ణయం అమలైతే, ఏటా వారిపై దాదాపు 1.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 13,600 కోట్లు) అదనపు భారం పడుతుందని అప్పట్లో అంచనాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయంతో ఆ ఆందోళన తొలగిపోయింది.

# నేటి ఎమ్మెల్యే పర్యటన వివరాలు

కందుకూరు

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పర్యటన వివరములు ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని 25 వ వార్డు కేసరగుంట కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటలకు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆనందపురం గ్రామంలో మోపాడు చెరువు ఆయకట్టు పరిధిలోని పంట కాలువలు పూడిక తొలగించే భూమి పూజ కార్యక్రమం లో పాల్గొంటారు



# జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

# పదవీ విరమణ చేసిన ఏఈకి సన్మానం

గుడ్లూరు అ

కాకర్ల వెంకటేశ్వర్లు గృహ నిర్మాణ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా 38 సంవత్సరములు నిర్విరామంగా సేవలు అందించి శాఖా పరంగా అభినందనలు పొందుతూ ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందుతూ ఈ సోమవారం పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాకర్ల వెంకటేశ్వర్లుకి ఘన సన్మానం చేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. గృహ నిర్మాణశాఖ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది. హృదయపూర్వక పదవీవిరమణ శుభాకాంక్షలు తెలిపారు. వీరి భావిజీవితం అయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

## -ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు






అక్షర విజేత రావులపాలెం
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేదోడు అందిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అలింకో ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకణాలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 436 మంది దివ్యాంగులకు సుమారు రూ 68 లక్షలతో 630 కృత్రిమ ఉపకరణాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ఆర్థోపెడిక్, దృష్టి, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణతో పాటు ఆసుపత్రులు, ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనందిస్తుందన్నారు పిల్లలు, మహిళలు, వృద్ధులు వికలాంగులకు తగిన శిక్షణ ఇస్తుందని, గత ఏడాది నవంబర్ లో ఆలింకో సంస్థ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి దివ్యాంగుల్లో లోపాలను శాస్త్రీయపరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. కృత్రిమ అవయవాల పంపిణీకై జిల్లాకు రూ. 4 కోట్లు సంస్థ కేటాయించిందని తెలిపారు. ఇందులో కొత్తపేట నియోజకవర్గానికి రూ. 68 లక్షలు (రూ. 68,21,953) వెచ్చించినట్లు వివరించారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 101, ట్రై సైకిళ్లు 59, వీల్ చైర్లు 69, నడక కర్రలు 65 తో సహా మొత్తం 630 పరికరాలు ఈ కార్యక్రమంలో 417 దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీవో శ్రీకర్,అనపర్తి నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఆకుల రామకృష్ణ,అయినవిల్లి సత్తిబాబు గౌడ్ నాలుగు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రముఖ న్యాయవాదులతో బిఎస్ఎస్ బృందం

అక్షర విజేత ఎమ్మిగనూరు కర్నూలు
సీనియర్ న్యాయవాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పాలూరు రవి గువేరా మరియు కర్నూల్ మెడికల్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ దేవ శంకరయ్య లతో తో బి.ఎస్.ఎస్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ తన బృందంతో పాటు కలిశారు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నెమలి వలే నాట్యమాడుతుందంటూ ఈ అవినీతిపై ప్రజాప్రయోజనాల వ్యాజ్యానికి తమరు మాకు సహకరించాలని సీనియర్ న్యాయవాదిని రామతీర్థం అమరేష్ కోరారు, అందుకు ఎల్లప్పుడూ బి.ఎస్.ఎస్. సంఘానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ మరియు హైకోర్టు సుప్రీంకోర్టు తరఫున మీకు మా సహకారం ఉంటుందని న్యాయవాది తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎస్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ హరికృష్ణ మహిళా నాయకురాలు అరుణ. బి. ఎస్. ఎస్. కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు. చిలకలదోన దేవపుత్ర, మునెప్ప తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ అనుమతితోనే రిసార్ట్స్ నిర్మాణం

## - మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు

అక్షర విజేత అరకులోయ.
మండలకేంద్రమైన ప్రధాన రహదారి,విద్యుత్ సబ్స్టేషన్ సమీపంలో పాంగి చిన్నారావు నూతనంగా నిర్మిస్తున్న (రిసార్ట్స్) నిర్మాణం తాను కొనుగోలు చేసిన సొంత జిరాయితి పట్టా భూమి పరిధిలోనే (హోటల్) రిసార్ట్స్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు రెవెన్యూ శాఖ, పంచాయతీ అధికారులు స్పష్టంగా నిర్ధారించారని పాంగి చిన్నారావు పేర్కొన్నారు. చిన్నారావు మాట్లాడుతూ నా మీద కక్షపూరితంగా వ్యక్తిగతంగా రాజకీయంగా బురదజల్లే ఆరోపణలతో తప్పుడు రాతలతో పత్రికలలో ప్రచురిస్తూ నా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆయన తెలిపారు. నేను కొనుగోలు చేసిన సొంత భూమిలోనే బ్యాంకు లోను తో ఎటువంటి బినామీలు లేకుండా హోటల్ నిర్మిస్తున్నానని, నా జిరాయితీ పట్టా భూమిలోనే రెవెన్యూ శాఖ ల్యాండ్ కన్వెన్షన్ ధ్రువపత్రాలు కలిగి ఉన్నానని, పంచాయితీ అప్రూవల్, పంచాయితీ అనుమతి, రెవిన్యూ సర్వే రిపోర్ట్ కలిగిన జిరాయితి సొంత పట్టా భూమిలోనే (హోటల్) రిసార్ట్స్ నిర్మాణం పనులు జరుగు తున్నాయినీ, రెవిన్యూ అధికారులు నిర్ధారించి సర్వే ధృవపత్రాలు ఇచ్చి ఉన్నారని వారు తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా (హోటల్) రిసార్ట్స్ నిర్మాణం చేపడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. నూతన హోటల్ ప్రభుత్వ అనుమతి పత్రాలు పొందియున్నగాని కక్షపూరితంగా వ్యక్తిగతంగా రాజకీయంగా అణదొక్కటానికివైసీపీ పార్టీ పెద్దలపై నిందలు వేస్తూ తప్పుడు రాతలు వ్రాస్తున్నారని ఆయన తెలిపారు. అరకులోయ ప్రాంతంలో అనేక బినామీ అక్రమ కట్టడాలు ఉన్న అవేమి కనిపించడం లేదని నాపై కక్షపూరితమేనని ఆయన పేర్కొన్నారు. వివిధ పత్రికల్లో తప్పుడు వార్తలకు స్పందించిన జిల్లా రెవెన్యూ, పంచాయతీ అధికారులు హోటల్ (రిసార్ట్స్) నిర్మాణం స్థలాన్ని పరిశీలించి పట్టా భూమిలోనే హోటల్ నిర్మిస్తున్నారని జిల్లా అధికారులు నిర్ధారించారని వారు తెలిపారు. కొంతమంది స్థానికుల ప్రోత్సహంతో వివిధ పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురిస్తున్నారని, నిజాలు తెలుసుకొని పత్రికల్లో ప్రచురించాలని, అనుమానాలు ఆరోపణాలు మంచిది కాదని అధికారులను సంప్రదించి వివరణ తీసుకుని పత్రికల్లో వార్తలు ప్రచురించాలని ఆయన సూచించారు. గిరిజన యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా హోటల్ నిర్మాణం బ్యాంకు లోను పొందటానికి



ప్రయత్నిస్తున్నానని. ప్రభుత్వ అనుమతి పత్రాలు, ప్రభుత్వా అనుమతితోనే, నేను కొనుగోలు చేసిన జిరాయితి పట్టా భూమి పరిధిలోనే హోటల్ (రిసార్ట్స్) నిర్మించుకొంటున్నాని పాంగి చిన్నారావు స్పష్టం చేశారు.

### ఆదోని పట్టణంలో నూతనంగా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి పాల్గొన్న ఎమ్మిగనూరు నియోజకవర్గ వై.సీ.పీ.సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

అక్షర విజేత ఎమ్మిగనూరు
ఆదోని పట్టణంలో ఎమ్మిగనూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కె. రఘు ఆహ్వానం మేరకు నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులుఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో సోగనూరు భీమిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్ట రంగయ్య,దారాల శీను,జాన హరికృష్ణ,ఆదోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### భార్య ను కడ తీర్చిన భర్త హనుమంతును అరెస్ట్ చేసిన మంత్రాల యం ఎస్సై శివాంజల్



అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం మండలంలో సుగూరు గ్రామం లో నెల 26న భార్య లక్ష్మీ దేవి. మీద అనుమానంతో భర్త హనుమంతు హత్య చేసి పరారైన విషయం తెలిసిందే. మృతురాలి లక్ష్మీదేవి తమ్ముడు శ్రీనివాసులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన. మంత్రాలయం ఎస్సై శివంజిల్. ప్రత్యేక బృందాలతో పరారీలో ఉన్న నిందితుడని సోమవారం పట్టుకున్నట్లు తెలిపారు. నేడు న్యాయస్థానంలో హాజరు పరుస్తామని ఎస్సై శివాంజల్ తెలిపారు

# బిఎస్ఎఫ్ జవాన్‌కు న్యాయం చేయండి

### నందవరం తాసిల్దార్ కు వినతి పత్రం

### అందించిన దేశ నెట్వర్క్ అధినేత గురురాజరావు

అక్షర విజేత ఎమ్మిగనూరు
దేశ రక్షణ కోసం పని చేస్తున్న బి.ఎస్.ఎఫ్. జవాన్ షేక్ ఖలీల్ భూమికే న్యాయం జరగలేదని. మరి సామాన్యుల సంగతి ఏంటని సామాజికవేత్త దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజు రావు ప్రశ్నించారు. జవాన్ కు న్యాయం చేయాలని తాసిల్దార్ శ్రీనివాసులను ఆయన వినతిపత్రం ని అందించారు. గ్రామ పరిధిలో జవాన్ కు రెండు ఎకరాల భూమి ఉండగా రీసర్వే తర్వాత 1.32 ఎకరాలే చూపిస్తున్నారని. చెప్పారు ఇంక రావలసిన భూమి 0.68 . మిగిలిన భూమికి న్యాయం చేయాలని కోరారు.



# ‘ఆ ఇద్దరికీ’ అపన్న హస్తం అందించిన వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి

### ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు

### ఒకటిన్నర సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు ఖర్చులతో పాటు చదువు అయ్యే ఖర్చు భరిస్తామని హామీ





అక్షర విజేత మంత్రాలయం
శనివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ‘ఆ ఇద్దరు’ కథనానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. స్పందించారు. మంత్రాలయం మండలం మాధవరం తాండ గ్రామానికి చెందిన సుగాలి చిన్న రంగమ్మ,ఆమె కూతురు కిర్తిబాయిలు గూడు లేక చెట్టు నీడన జీవనం సాగిస్తున్న వైనంపై ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. స్పందించి, వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి. ని యం తాండకు వెళ్లి చిన్న రంగమ్మ,కిర్తిబాయిలను కలిసి,శాశ్వత ప్రాతిపదికన దాదాపు ఒకటిన్నర సెంట్ల స్థలం కొని ఇవ్వడంతో పాటు, ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు ఖర్చులు,కిర్తిబాయి చదువుకు అయ్యే ఖర్చు భరిస్తామని ఎమ్మెల్యే వై .బాలనాగి రెడ్డి. తరుపున హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాంపురం రెడ్డి కుటుంబ సభ్యులకు చిన్న రంగమ్మ,కిర్తిబాయి లు కృతజ్ఞతలు తెలియజేశారు

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎస్సై అశోక్ కుమార్ కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ మంచి వ్యక్తులను కోల్పోవడం బాధాకరం

### -ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు

### -కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే సత్యానందరావు





అక్షర విజేత కొత్తపేట
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఎస్సై అశోక్ స్వగ్రామైన నరసాపురం వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కానిస్టేబుల్ జీవన్ కుటుంబ సభ్యులను ఆలమూరులో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇరువురు మంచి వ్యక్తులని, పోలీస్ శాఖలో వారు చేసిన సేవలను కొనియాడారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :
టీ.ఎన్.పేట ఉన్నత పాఠశాల నందు ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన మహిమలూరు సూర్య ప్రకాష్ రావు ను పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు,విద్యార్థులు,బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ వృత్తి పట్ల నిబద్ధతతో,అంకితభావంతో పనిచేసి పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని వారి సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,ఎమ్మార్జీ రాజేంద్రకుమార్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలి

## ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి వినతి -ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రాజు

అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం నియోజవర్గం మంత్రాలయం రామచంద్ర నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణాల గురించి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు పట్టణ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎం. రాజు మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం రామచంద్ర నగర్ కాలనీ సెల్ టవర్ ఏరియా , 14వ వార్డు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్లు వేసి సిసి రోడ్లు వేయడం మరిచారు, అదేవిధంగా రామచంద్ర నగర్ కాలనీలో ఇంకా 7 వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణాన్ని చేపట్టలేదు . మండల అధికారులకు గత నాలుగు నెలలుగా వినతుల రూపంలో సమస్యను వివరిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గురించి సబ్ కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వివరించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ



కార్యక్రమంలో మంత్రాలయం పట్టణ నాయకులు ఎం మనోజ్ ,డి .వెంకటేష్, కే చిన్న రాజు, ఎం .మురళి లు పాల్గొన్నారు..

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో మొదటి ఐదు స్థానాలు సాధించిన లహరి,సమీరా,చరణ్,కీర్తి,శృతి లకు వరుసగా ఎనిమిది వేలు,ఏడు వేలు,ఆరు వేలు,ఐదు వేలు,నాలుగు వేలు వంతున చుంచులూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి చింతంరెడ్డి సిద్ధారెడ్డి,జయమ్మ ల కుమారుడు ప్రవాస భారతీయుడు సుదర్శన్ రెడ్డి దాతృత్వంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరోక పూర్వ విద్యార్థి బుగాట్టి షూ కంపెనీ నందు ప్రోడక్ట్ డెవలప్ మెంట్ మేనేజర్ గా పని చేస్తున్న దువ్వూరు సురేష్ కుమార్ విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ప్రోత్సాహక



నగదు బహుమతులు అందజేయడం అభినందనీయమనీ,విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,మాజీ సర్పంచ్ దువ్వూరు జయదేవ్,గ్రామానికి చెందిన ఇరుకుమాటి మురళీధర్ రావు,ఓబులమ్మ,తంగేడుపల్లి సుబ్బయ్య,మల్లీశ్వరి,అశ్విని, ఉపాధ్యాయులు రమణయ్య,పెంచలరావు,మల్లిఖార్జున స్వామి,బాలాజీ,తిరుపాలు,రహీమ,రాజేంద్ర కుమార్,సునీత,గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలి

## -సీనియర్ సిటిజన్స్ ఫోరం ఫర్ బెటర్ సొసైటీ దశాబ్ది వార్షికోత్సవంలో ఎమ్మెల్యే అంజిబాబు, రిటైర్డ్ న్యాయమూర్తి శేషసాయి....

అక్షరవిజేత,భీమవరం :
ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలని, వయోవృద్ధులు ఆరోగ్యం ఎప్పుడూ కాపాడుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో సోమవారం సీనియర్ సిటిజన్స్ ఫోరం ఫర్ బెటర్ సొసైటీ దశాబ్ది వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు, హైకోర్ట్ రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమం అందరి



బాధ్యత అని, వయో వృద్ధులంటే చిన్న పిల్లలతో సమానమని, చిన్నపిల్లలను చూసుకున్నట్లే వారిని చేసుకోవాలని, కాపుడుకోవాలని అన్నారు. హైకోర్ట్ రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి మాట్లాడుతూ ఇప్పుడున్న బిజీ ప్రపంచంలో చాలా మందికి తమ కుటుంబాల్లోని పెద్ద వయసువారిని చూసుకోవడం ఇబ్బందిగా మారుతోందని, ప్రతిక్షణం కంటికి రెప్పలా



కాపాడుకోవాలని ఉన్నా అది ప్రాక్టికల్గా సాధ్యపడకపోవచ్చునని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు ను సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వీకే నాగేశ్వరరావు, బోనం పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ అధ్యాపకులు అదనపు విజ్ఞానాన్ని అధ్య యనం చేయాలి...

అక్షరవిజేత,భీమవరం:
సాంకేతిక విద్యారంగం మరింత ప్రగతిని సాధించాలంటే అధ్యాపకులు సైతం తమకు సంబంధించిన కోర్సుకు పరిమితం కాకుండా ఇతర ఇంజనీరింగ్ విభాగాల్లో నూ ప్రధానమైన అంశాలను అధ్యయనం చేయాలని ప్రముఖ విద్యావేత్త జేఎన్టీయూకే , కాకినాడ అడ్జంక్ట్ ప్రొఫెసర్ డాక్టర్ జి వి ఎస్ శాస్త్రి అన్నారు.” సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ అల్ట్రా ఫైన్ గ్రైండ్ మెటీరియల్స్ అండ్ కాంపోజిట్స్” అనే అంశంపై ఐదు రోజులపాటు జేఎన్టీయూకే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మెకానికల్ విభాగం, జేఎన్టీయూకే, ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం సంయుక్తంగా ఐదు రోజులు పాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం సోమవారం ఉదయం మెకానికల్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్లో ప్రారంభించారు. కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సురేష్ బాబు అధ్యక్షత వహించారు. డాక్టర్ జి వి ఎస్ శాస్త్రి తన ప్రసంగం కొనసాగిస్తూ ఇంజనీరింగ్



అధ్యాపకులు ఎఫ్ డి పి లకు, వర్క్ షాపులకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం వలన అదనపు విజ్ఞానాన్ని అధ్యయనం చేసేందుకు అవకాశం ఏర్పడుతుందని దీనిని ప్రతి అధ్యాపకుడు గమనించాలని ఆయన నొక్కి చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇంజనీరింగ్ ఉత్పత్తులన్నీ సివిల్ ఎలక్ట్రికల్ మెకానికల్ ఎలక్ట్రానిక్స్ ఇలా రకరకాల విభాగాల సంబంధించిన పార్టికల్స్ అన్ని కలిపి ఒక ఉత్పత్తి రూపంలో బయటకు వస్తున్నాయని దీనిని గమనించి ఇతర విభాగాల సబ్జెక్టులు కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ యూనివర్సిటీ



కాలేజీలు యూనివర్సిటీలు అటానమస్ కళాశాలలు సంయుక్తంగా ఇటువంటి ఎఫ్డిపీలు నిర్వహించటం వలన అధ్యాపకులకు ఎంతో మేలు జరుగుతుందని నూతన విద్యా విధానంలో కూడా ఇటువంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఎఫ్ డి పి కి సుమారు 70 మంది అధ్యాపకులు రిజిస్టర్ చేయించుకుని పాల్గొంటు న్నట్లు చెప్పారు. ఎఫ్ డి పి నిర్వహించే అవకాశం తమకు కల్పించినందుకు జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ కు కృతజ్ఞతలు తెలిపారు

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత....

అక్షరవిజేత,భీమవరం :
పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని టీడీపీ రాష్ట్ర యాదవ సాధికారిత కమిటీ డైరెక్టర్ కొండ్రు శ్రీనివాస్ అన్నారు. సోమవారం భీమవరం సంస్కార్ స్కూల్లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించి మొక్కలను పంపిణీ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం కాలుష్య మవుతోందని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. స్కూల్ డైరెక్టర్ నందమూరి నాగ ప్రశాంతి, ప్రిన్సిపాల్ అడపా సత్యవతి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించడం, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మొక్క మానవాళి మనుగడకు జీవనాధారమని, ప్రతి ఒక్కరూ నివాస పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందించేలా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి కుమారి, మహాలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు





# ప్రజా సేవకు విరమణ ఉండదు

## -. ఎమ్మెల్యే అంజిబాబు....



అక్షరవిజేత,భీమవరం :
పదవీకి విరమణ ఉంటుంది తప్ప, ప్రజా సేవకు విరమణ ఉండదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ పిఎన్ వి సత్యనారాయణ మూర్తి పదవి విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని మాట్లాడారు. పదవుల నుంచి దిగిపోయిన ప్రజల్లోను తోటి ఉద్యోగులను విలువైన గౌరవం సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం తాను పని చేసిన సంస్థకు తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందించాలని, ప్రతి ఉద్యోగి పదవి విరమణ తో తమ జీవితం ఆగిపోయింది అనుకోకుండా సంస్థకు సేవలందించాలని అన్నారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి మాట్లాడుతూ ఆర్టీసీ మేనేజర్ గా సత్యనారాయణ ఎటువంటి రిమార్కు లేకుండా క్రమశిక్షణ నిబద్ధతతో తన విధులు నిర్వహించారని, ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వ హించాలని అన్నారు. అనం తరం సత్యనారాయణ మూర్తి దంపతులను సత్కరించారు. ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం.



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :
నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందలి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘంలో సభ్యులుగా నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మిత్రులందరికీ పండుగ వాతావరణంలో పాఠశాలలన్నింటిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించుట జరిగినది పై కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్ జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ నాయకుడు నాయబ్ భాష మరియు సీనియర్ కార్యకర్తలు వెంకటయ్య సాంబశివారెడ్డి టీసీ వెంగయ్య మస్తాన్ భాష తిరుపాలు భాస్కర్ పాల్గొని విజయవంతంగా మొదటి రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు .

# మా బడి మాకు కావాలంటూ కలక్టరేట్ వద్ద నిరసన...

అక్షరవిజేత,భీమవరం :
మా బడి మాకు కావాలి .. మా మాస్టర్ మాకు కావాలి అంటూ పెనుమంత్ర మండలం పెను మంత్ర పరిదిలోని సూర్యా రావు పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు సోమవారం భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేశారు. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన



కమిటీ పౌండర్ కోనా జోసెఫ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. దూరంగా ఉన్న పాఠశాలలో 3,4,5 తరగతులను విలీనం చేయడం సరికాదని, ఈ విద్య సంవత్సరం పాత పాఠశాలలోనే కొనసా గించాలని కోరుతున్నామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులను, చదువును దూరం చేయడం సరికాదన్నారు.

# టీడీపి ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు యం.తాండ రంగమ్మ కూతురు కీర్తి కు కొత్త గృహని నిర్మిస్తామన్న యువనేత ఎన్.రాకేష్ రెడ్డి.

అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం మండలం మాధవరం తండా కి చెందిన చిన్న రంగమ్మ మరియు కీర్తి బాయ్ తల్లి కూతుళ్లకు ఇల్లు లేక చెట్టు కింద ఉంటున్నారన్న ఆంధ్రజ్యోతి కథనం మేరకు స్పందించిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు యువనేత ఎన్.రాకేష్ రెడ్డి , పంచాయతీ సెక్రటరీ ఈరోజు తాండాకి వెళ్లి ఇల్లు లేక అవస్థలు పడుతున్న తల్లి కూతుళ్ళ కు అధికారుల సమక్షంలో ఇల్లు మంజూరు అయినా విషయం తెలుసుకొని త్వరలోనే కొత్త ఇంటిని నిర్మించి తల్లికూతుళ్ళకు అందచేయాలనీ అధికారులకు సూచించారు.మరియు వారికి సరిపడా కిరాణా సరుకులను ఇస్తూ ఏ అవసరం వచ్చినా మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ఉంటారని,తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఏవైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యకు చూపుతామని వారికి భరోసానిచ్చారు

# హంసవరం గ్రామంలో జరిగిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన....





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం హంసవరంలో గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్ కు సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హాజరైయ్యారు . అనంతరం మాజీ సర్పంచ్ కాలిబోయిన జోగారావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కాలిబోయిన గంగారావు, ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చాలా ఓపికగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యనమల దివ్య రాజకీయాలకు తావులేకుండా ప్రతి సమస్యను పారదర్శకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజా దర్బార్ ముందుకు వచ్చిన సమస్యలను పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, హౌసింగ్, పెన్షన్లు వంటి సమస్యలు ప్రజా దర్బార్ ముందుకు వచ్చాయి.అందరి సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అద్యక్షుడు కాలిబోయిన దుర్గా ప్రసాద్, మోడల్ స్కూల్ చైర్మన్ కృష్ణ, అమలాపురం సత్యనారాయణ, డాక్టర్ విజయ్,పల్లేటి సింహాచలం,నీలాపు వెంకటరెడ్డి,చుక్క రమేష్ రెడ్డి,నక్క వీరబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# పేట పురపాలక సంఘం 1వ డివిజన్ పరిధిలో పదవీ విరమణ చేసిన పారిశుధ్య కార్మికులు

**వారికి ఘనంగా సత్కరించిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు**



అక్షర విజేత చిలకలూరిపేట
స్థానిక పురపాలక సంఘం 1వ డివిజన్ పరిధిలో పారిశుధ్య కార్మికులు గా పని చేస్తూ పదవీ విరమణ చేసిన పారిశుధ్య కార్మికులు,ఏ,నరసమ్మ,ఏక శిరి వరలక్ష్మీ,లకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ రమణ రావు ఆధ్వర్యంలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబుముఖ్య అతిథిగా హాజరై పదవి విరమణ చేసిన వారిని ఘనంగా సత్కరించి పీఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్2 శానిటరీ ఇనస్పెక్టర్ సునీత%ఓ% శానిటేషన్ మేస్త్రీలు సెక్రటరీ లు,సిబ్బంది తో పాటు,ఎఐటియుసి. సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభవంతులకు ప్రోత్సాహం ఎంతో అవసరం...

**ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే అంజిబాబు....**

అక్షరవిజేత,భీమవరం :
ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, ఇటీవల కాలంలో బాలికలే విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారని, ప్రతిభవంతులకు ప్రోత్సాహం ఎంతో అవసరమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. కడప జిల్లా ఇడుపులపాయ ప్రభుత్వ కళాశాలలో ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. ఉన్నత చదువులకు వెళ్లలేని విద్యార్థులు నిరాశ చెందవద్దని, తమ దృష్టికి తీసుకుని వస్తే వారి చదువులకు పూర్తి సహకరం అందిస్తామని, విద్యతోనే దేశ అభివృద్ధి అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణానికి చెందిన కారుమూరి సాయి హర్షిణి భీమవరం ఎఆర్ కేఆర్ మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి కడప జిల్లా ఇడుపులపాయ లోని ప్రభుత్వ కళాశాలలో ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిందని, భూపతి రాజు సూర్యనారాయణ రాజు రూ 10 వేలు లను విద్యార్థి



ఉన్నత చదువుకు సహకారం అందిం చారని తెలిపారు. కార్యక్ర మంలో ఆకుల కృష్ణ, కారు మూరి సత్యనారాయణ మూర్తి, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడికి ఖండన

**తహసిల్దార్ సీతారామయ్యకు వినతిపత్రం అందజేస్తున్న తాడేపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు**




అక్షర విజేత తాడేపల్లి:
ఈ నెల 28 వ తేదీన తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ లో మహాన్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి సీతారామయ్యకు తాడేపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జొన్న వెంకటేష్,తక్కెళ్ళ పాటి నాగిరెడ్డి మాట్లాడుతూ మీడియాపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.మీడియా సంస్థపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా కథనాలపై అభ్యంతరాలు ఉంటే ఖండన వెయ్యమని అడగవచ్చు అన్నారు. అది కాకపోతే న్యాయస్థానంలో సదురు ప్రతినిధిపై కేసు వేయవచ్చని చెప్పారు. నాలుగో స్తంభమైన మీడియాపై భౌతిక దాడులకు దిగటం, కార్యాలయ ఆవరణలోని వాహనాలను ధ్వంసం చేయటం సరైన పద్ధతి కాదని హితవు బలికారు. వినతి పత్రం అందజేసిన వారిలో తాడేపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కటికల కమల్ కుమార్,కోశాధికారి పామర్తి సుబ్రమణ్యం,సభ్యులు తాడి బోయిన నాగేశ్వరరావు,శిరందాసు శ్రీనివాసరావు,తుడిమెల్ల రాంబాబు,పానేం ప్రదీప్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# భీమవరం లయన్స్ క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం....

**-ప్రెసిడెంట్, సెక్రటరీ, కోశాధి కారి గా బోండారాంబాబు,అల్లు తులసి ప్రసాద్, రామకృష్ణలతో ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి...-త్వరలో లయన్స్ ఉచిత కంటి ఆసుపత్రి ప్రారంభం....**

అక్షరవిజేత,భీమవరం
భీమవరం లయన్స్ క్లబ్ 20 25-26 సంవత్సరం కుగాను నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. పెదఅమిరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ప్రెసిడెంట్ గా బోండా రాంబాబు, సెక్రటరీ అల్లు తులసి ప్రసాద్, కోశాధికారి కనగర్ల రామకృష్ణ, జోన్ చైర్మన్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, కో ఆర్డినేటర్ పేరిచర్ల మూర్తిరాజు, వైస్ ప్రెసిడెంట్ వివిఎస్ నాగేశ్వరరావు, గోపిశెట్టి మురళీ కృష్ణారావు, క్లబ్ అడ్మినిస్టేటర్ నందమూరి రాజేష్, సర్వీస్ చైర్మన్ సరోజని మహ్మద్, మార్కెటింగ్ చైర్మన్ నారేడిమిల్లి మహేష్ కుమార్, పేరిచర్ల కృష్ణంరాజులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి మాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సమాజసేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అద్వితీయమని, మరింత సేవలు చేస్తూ క్లబ్ స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ కన్వీనర్ చిలువూరి కృష్ణంరాజు మాట్లాడుతూ త్వరలో భీమవరం నియోజకవర్గంలో లయన్స్ ఉచిత కంటి ఆసుపత్రిని ప్రారంభిస్తామని, రెండు ఏళ్లలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ బోండా రాంబాబు, కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని, మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని లయన్స్ క్లబ్ బలోపేతానికి మరింత కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ ఆర్వీ సూర్యనారాయణ రాజు, యిర్రింకి సూర్యారావు, గాదిరాజు సుబ్బరాజు, వబిలిశెట్టి కనకరాజు, వేగిరాజు విశ్వనాధ రాజు, ఎస్




కృష్ణంరాజు, కారుమూరి సత్యనారాయణ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఓలేటి శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, పులవర్తి రామకృష్ణ,సుభద్ర దేవి, పలివెల సురేంద్ర, అరవ వరప్రసాద్, కోయ కిశోర్, కొమ్ముల మురళీ, పేర్ని సుబ్రమణ్యం, డిఎన్నార్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, గోకరాజు పాండు రంగరాజు, ఆదిత్య కృష్ణంరాజు, రాంబాబు పాత మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆల్టర్నేట్ స్కూల్ ప్రారంభించుకున్న గ్రామస్తులు.



అక్షర విజేత,అనంతగిరి:
అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం పరిధిలో గల పినకోట పంచాయతీ, సోలుబొంగు గ్రామంలో 8 మందిని ఒకటి నుంచి రెండో తరగతి వరకు చదువుకున్న పిల్లల కోసం
తాత్కాలికంగా స్కూల్ షెడ్ నిర్మాణం చేసుకొని సోమవారం ఉదయం నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించారు, అందులో పినకోట,జీనబాడు ఆశ్రమ స్కూల్లో బడి మానేసిన నలుగురిని చేర్పించమని విద్య వాలంటీర్ గెమ్మెల రమణ తెలిపారు,
ఈ సందర్భంగా గ్రామస్తులు జి.సత్యం,జి.ఈశ్వరరావుల తోపాటు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కలెక్టర్ ఒకసారి మా గ్రామాన్ని సందర్శించాలని త్వరలోనే పుస్తకాలు,యూనిఫామ్ బ్యాగులు అందించాలని అధికారులు కోరుకున్నారు.

# డ్రగ్స్ కేసు: మూడో నిందితుడు కారసాని శివ ప్రసాద్ రెడ్డి అరెస్ట్

అక్షర విజేత చిలకలూరిపేట
గుంటూరు, గత శుక్రవారం (జూన్ 28న) బెంగుళూరు నుండి గుంటూరుకు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేస్తున్న కేసులో మూడో నిందితుడైన కారసాని శివ ప్రసాద్ రెడ్డి అలియాస్ ప్రసాద్ రెడ్డిని చిలకలూరిపేట రూరల్ సి.ఐ. బి. సుబ్బానాయుడు ఈరోజు అరెస్ట్ చేశారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం**

చిలకలూరిపేట మండలం, బొప్పూడి జంక్షన్ వద్ద పక్కా సమాచారంతో నిఘా వేసిన చిలకలూరిపేట రూరల్ పోలీసులు, బెంగుళూరు నుండి వస్తున్న కారసాని శివ ప్రసాద్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ప్రసాద్ రెడ్డి వయస్సు 40 సంవత్సరాలు. గుంటూరులోని కొరిటపాడు, రెడ్ల బజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు.
అరెస్ట్ అనంతరం, నిందితుడిని చిలకలూరిపేట రూరల్ సి.ఐ. శ్రీ బి. సుబ్బానాయుడు విచారించారు. విచారణ అనంతరం, కారసాని శివ ప్రసాద్ రెడ్డిని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరుగుతుందని,



మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సి.ఐ. సుబ్బానాయుడు తెలిపారు

# మీడియాపై దాడి హేయమైన చర్య

**మంగళగిరిలో కథం తొక్కిన జర్నలిస్టులు అంబేద్కర్ బొమ్మవద్ద రాస్తారోకో తహశీల్ధార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత**

అక్షర విజేత మంగళగిరి:
మీడియాపై దాడి చేయడం హేయమైన చర్యఅని మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వానపల్లి బ్రహ్మానాయుడు అన్నారు. హైదరాబాదులో మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బీఆర్ఎస్ పార్టీనేతలు చేసిన దాడికి నిరసనగా మంగళగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు కథం తొక్కారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం సోమవారం సాయంత్రం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా తహశీల్ధార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తహశీల్ధార్ కి వినతి పత్రం అందజేశారు.అనంతరం బ్రహ్మానాయుడు మాట్లాడుతూ పాలకప్రభుత్వాలు మీడియా స్వేచ్ఛని హరిస్తున్నాయని అన్నారు.మహాన్యూస్ కార్యాలయంపై దాడికి పాల్పడినవారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుని పత్రికా స్వేచ్ఛని కాపాడాలని కో%స్త్ర%రారు. సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ..మీడియాపై దాడిని అన్నిపార్టీలు ఖండించాలన్నారు. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే మీడియా సంస్థలు, మీడియా ప్రతినిధులపై దాడులు సరికాదన్నారు. ఇందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత సంఘాల నాయకులు
కారుమంచి రామారావు మాట్లాడుతూ రాజకీయ నాయకులు వారి గొప్పలు చెప్పుకోవడానికి మీడియాలు కావాలి కానీ వారి తప్పులను వెలికితీస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. మీడియా ప్రతినిధులపై దాడులు అరికట్టాలంటే ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను కోరుతున్నట్లు చెప్పారు. విద్యార్థి సంఘాల నాయకులు బాలాజీ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ ఏమిజరిగినా మీడియా ద్వారా తెలుస్తుందని అన్నారు. అటువంటి మీడియా సంస్థలపై దాడులు సరైంది కాదన్నారు. ఇప్పటికైనా దాడిచేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు బి.దయాకర్, ఎం.సిరిబాబు, ఈపూరి రాజారత్నం, ఎస్.శ్రీనివాసరావు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు,సీ. హెచ్ కళ్యాణ్, బత్తుల సాంబశివరావు, విడేల సాయిశ్రీనివాస్ (వాసు), ఎన్.శివన్నారాయణ, చదలవాడ సాయిచంద్,నాయుడు నాగరాజు, వెంకట్, ఎస్.కే.సుభాని, ఎం.మస్తాన్, ఎం.కిషోర్, బండారు సాంబశివరావు, జీ.దుర్గారావు, అన్వర్ ఖాన్, సురేష్, గుప్తా, శివరాత్రి శ్రీనివాసరావు, వేముల రాంబాబు, ఆరేపల్లి రాజు, సందు రామకృష్ణ, ఇందనం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# నాడు ఐటీ.. నేడు క్వాంటమ్, ఏఐ ముఖ్యమంత్రి

# ప్రతి ఆలోచనా యువత భవిత.. రాష్ట్రప్రగతి కోసమే : ప్రత్తిపాటి.

## -ఏపీని సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రబిందువుగా మార్చడమే చంద్రబాబు లక్ష్యం
## -రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి.. ఉద్యోగావకాశాలు కల్పించాలన్నదే లోకేశ్ ఆలోచన
## -గ్రామీణ ప్రాంత యువత కమ్యూనికేషన్ స్కిల్స్..ఆంగ్లంపై పట్టు సాధించాలి



అక్షర విజేత చిలకలూరిపేట : పెట్టుబడులు.. పరిశ్రమల ఆకర్షణతో రాష్ట్రయువతకు బంగారు భవిష్యత్ ను అందించి, రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రాష్ట్ర యువత సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష అని, ఆ దిశగా యువత తమను తాము మెరికల్లా తీర్చిదిద్దుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.పట్టణంలోని మార్గదర్శి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి... మేళా ప్రారంభించిన అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడారు.

**గతంలో ఐటీని అభివృద్ధిచేసిన చంద్రబాబు..**

క్వాంటమ్ కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దాలన్న సదాశయం దిశగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని, గతంలో ఉమ్మడిరాష్ట్రంలో ఐటీరంగాన్ని అభివృద్ధిచేయడంలో చంద్రబాబు కీలకపాత్ర పోషించిన విషయం నేటియువత గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. అమరావతిని క్వాంటమ్.. ఏ.ఐ రంగాలకు హబ్ గా మార్చాలన్న ముఖ్యమంత్రి ప్రణాళికలన్నీ రాష్ట్ర ప్రగతిలో భాగమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టీ.సీ.ఎస్, ఐ.బీ.ఎం, ఎల్ %డ% టీ సహకారంతో అమరావతిలో అతిపెద్ద క్వాంటమ్ వ్యాలీని సృష్టిస్తున్నారని, దానివల్ల భవిష్యత్ లో ఏపీ యువత క్వాంటమ్ కంప్యూటింగ్ లో ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు.

**అదనపు అర్హతలు ఉంటేనే అన్నిరంగాల్లో రాణిస్తారు..**

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువత కమ్యూనికేషన్ స్కిల్స్, ఆంగ్లంపై పట్టు సాధించాలని ప్రత్తిపాటి సూచించారు. తెలుగువారికి కష్టపడేతత్వం ఎక్కువని, దానికి తోడు నలుగురిలో రాణించాలంటే మంచి స్కిల్స్ తప్పనిసరి అని ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్ లో ప్రతీది ఐటీతో ముడిపడి ఉంటుందని, ఆ రంగంలో రాణించాలన్నా.. విదేశాల్లో స్థిరపడాలన్నా... ప్రతి ఒక్కరూ చదువుతో పాటు అదనపు అర్హతలు సాధించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జాబ్ మేళాలు నిర్వహించే కంపెనీలు కూడా ప్రతిభగల వారికి అవసరమైన అదనపు నైపుణ్యం అందించి, ఉద్యోగ శిక్షణలో రాటుదేలేలా చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చేబ్రోలు మహేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దమాల రవి, బేరింగ్ మౌలాలి, టీడీపీ నాయకులు తదితరులున్నారు.

# తప్పుడు సమాచారం ఇవ్వడం అధికారులకు తగదు

## -162 దుకాణాల గురించి నేను అడగ లేదు గనే కంటి రఘు



అక్షర విజేత మంత్రాలయంమంత్రాలయం
సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరిన నాకు తప్పుడు సమాచారం ఇవ్వడానికి గల కారణాలు తెలపాలని గనేకంటి రఘు తహసీల్దార్ కె. రమాదేవి ని కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తప్పుడు సమాచారం కాకుండా నేను దరఖాస్తు చేసుకున్న దానికి తగిన సమాచారం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3 2025 వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అన్యాక్రాంతమైన సర్వే నెంబర్ 54 లోని 50 సెంట్ల స్థలం గురించి, సర్వే నెంబరు 01 లో గత కొన్నేళ్ల క్రితం నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్న అక్రమ కట్టడాల గురించి వివరాలు అడిగానని తెలిపారు. సర్వే నెంబర్ 54 లో ఎల్ ఎఫ్ రోడ్డును శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వారు ఆక్రమించి 1.46 ఎకరాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్ణాటక బ్యాంకు లకు బిల్డింగులు నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా సర్వే నెంబర్ 01 లోని నదీ పోరంబోకు భూమిలో బృందావన గార్డెన్ అనే అద్దె గదుల సముదాయం, పంచముఖి దర్శన్ అనే అద్దె గదుల సముదాయం, రంగ భవనం అనే దాస సాహిత్య భవనం, సర్వఘ్న మందిరం, వ్యాస మందిరంతో పాటు ఇతర భవనాలను నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారని వాటిని నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి పొందారా? లీజు అగ్రిమెంట్ ఉందా? ఉంటే ఏ అధికారి ఇచ్చారు. నదీ పోరంబోకు లీజు ఎంతని నిర్ణయించారు, ఎన్ని ఏళ్లు ఇచ్చారు అనే విషయం పై గతంలో తహసీల్దార్ గా పని చేసిన ఎస్ రవి ని సమాచారం కోరగా నేను ధరఖాస్తులో ఎక్కడా కూడా ప్రస్తావించని దుకాణాల గురించి సమాచారం ఇచ్చి చేతులు దులుపుకోవడం మంచి పద్ధతి కాదని అధికారులకు హితవు పలికారు. అయినా సుప్రీంకోర్టు కూడా అక్రమ కట్టడాలు తొలగించాలని ఆదేశాలు ఉన్నాయని అమలు చేయకుండా ధరఖాస్తు దారున్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. లేని పక్షంలో న్యాయ స్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం కోరుతామన్నారు.



# మా బడి మాకు కావాలంటూ కలక్టరేట్ వద్ద నిరసన...

అక్షరవిజేత,భీమవరం :
మా బడి మాకు కావాలి .. మా మాస్టర్ మాకు కావాలి అంటూ పెనుమంట్ర మండలం పెను మంట్ర పరిదిలోని సూర్యా రావు పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు సోమవారం భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేశారు. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ పౌండర్ కోనా జోసెఫ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. దూరంగా ఉన్న పాఠశాలలో 3,4,5 తరగతులను విలీనం చేయడం సరికాదని, ఈ విద్య సంవత్సరం పాత పాఠశాలలోనే కొనసా గించాలని కోరుతున్నామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులను, చదువును దూరం చేయడం సరికాదన్నారు.ద

# భీమవరం లయన్స్ క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం....

## -ప్రెసిడెంట్, సెక్రటరీ, కోశాధి కారి గా బోండారాంబాబు,అల్లు తులసి ప్రసాద్, రామకృష్ణలతో ప్రమాణ స్వీకారంద చేయించిన హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి... -త్వరలో లయన్స్ ఉచిత కంటి ఆసుపత్రి ప్రారంభం....









అక్షరవిజేత,భీమవరం బీ
భీమవరం లయన్స్ క్లబ్ 20 25-26 సంవత్సరం కుగాను నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. పెదఅమిరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ప్రెసిడెంట్ గా బోండా రాంబాబు, సెక్రటరీ అల్లు తులసి ప్రసాద్, కోశాధికారి కనగర్ల రామకృష్ణ, జోన్ చైర్మన్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, కో ఆర్డినేటర్ పేరిచర్ల మూర్తిరాజు, వైస్ ప్రెసిడెంట్ వివిఎస్ నాగేశ్వరరావు, గోపిశెట్టి మురళీ కృష్ణారావు, క్లబ్ అడ్మినిస్టేటర్ నందమూరి రాజేష్, సర్వీస్ ఛైర్మన్ సరోజని మహ్మద్, మార్కెటింగ్ చైర్మన్ నారేడిమిల్లి మహేష్ కుమార్, పేరిచర్ల కృష్ణంరాజులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి మాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సమాజసేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అద్వితీయమని, మరింత సేవలు చేస్తూ క్లబ్ స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ కన్వీనర్ చిలువూరి కృష్ణంరాజు మాట్లాడుతూ త్వరలో భీమవరం నియోజకవర్గంలో లయన్స్ ఉచిత కంటి ఆసుపత్రిని ప్రారంభిస్తామని, రెండు ఏళ్లలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ బోండా రాంబాబు, కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని, మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని లయన్స్ క్లబ్ బలోపేతానికి మరింత కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ ఆర్వీ సూర్యనారాయణ రాజు, యిర్రింకి సూర్యారావు, గాదిరాజు సుబ్బరాజు, వబిలిశెట్టి కనకరాజు, వేగిరాజు విశ్వనాధ రాజు, ఎస్ కృష్ణంరాజు, కారుమూరి సత్యనారాయణ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఓలేటి శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, పులవర్తి రామకృష్ణ,సుభద్ర దేవి, పలివెల సురేంద్ర, అరవ వరప్రసాద్, కోయ కిశోర్, కొమ్ముల మురళీ, పేర్ని సుబ్రమణ్యం, డిఎన్నార్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, గోకరాజు పాండు రంగరాజు, ఆదిత్య కృష్ణంరాజు, రాంబాబు పాత మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 180 కేజీల గంజాయి పట్టివేత.

## -ఇద్దరిని అదుపులో తీసుకున్న పోలీసులు.

అక్షర విజేత,అల్లూరి జిల్లా,దేవిపట్నం:
డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, ప్రోహిబిషన్, ఎక్సైజ్, ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి ఆదేశాల మేరకు ఎస్ఎఫ్ టీ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవ దత్తు ఆధ్వర్యంలో ఎస్టీఎఫ్ ఇన్స్పెక్టర్ త్రినాథ్ రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్,ఎస్ ఐ పైడేశ్వర రావు కలిసి, దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామ సమీపంలో రూట్ వాచ్ చేయుచు,ఆటోలో అక్రమం గా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 180 కేజీ ల గంజాయి ను స్వాధీన పరుచుకుని, సదరు గంజాయి రవాణా కి ఉపయోగించిన ఆటో ను సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.



# స్వర్ణాంధ్ర 2047 విజన్ తో ప్రణాళికయుతంగా.....

# కూటమి ప్రభుత్వము చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.-ప్రభుత్వ విప్ దివ్య.







అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం జగన్ విధ్వంసకర పాలన అంతమొందించిన యావత్తూ ప్రజానీకం సుపరిపాలన కోసం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి పట్టాభిషేకం చేసారు.ఇదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజా ఆకాంక్షల నెరవేర్చడంలో ఎక్కడా వెనుకడుగు వేయలేదు.అభివృద్ధి, సంక్షేమం జోడేడ్లుగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు వేసింది.మరో వైపు స్వర్ణాంధ్ర 2047 విజన్ తో ప్రణాళికా యుతంగా
వడివడి అడుగులు వేస్తుంది.ఏడాది సుపరిపాలనంతా జనరంజకమే.అభివృద్ధీ..సంక్షేమమే. సుపరిపాలన తొలి అడుగు నినాదంతో ఇంటింటికీ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్ యనమల దివ్య పార్టీ శ్రేణులను సమాయత్తం చేసారు.చేసిందీ చెబుతూ... చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ జులై 2వతేదీ నుంచి ఎమ్మెల్యే యనమల దివ్య తుని నియోజకవర్గంలో
శుభారంభం చేయనున్నారు.ఈనేపధ్యంలో ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ చార్జీలు, కన్వీనర్ల ఎమ్మెల్యే యనమల దివ్య ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికీ టీడీపీ ప్రతిష్టాత్మకంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని,నెల రోజుల పాటు కొనసాగే ఈకార్యక్రమం ద్వారా క్లస్టర్లు,యూనిట్, బూత్ కన్వీనర్లు,కో కన్వీనర్లు టీడీపీ యాప్ ద్వారా రోజుకి 50 ఇళ్ళకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని ఇదేసందర్భంలో ఆయా కుటుంబాలు ప్రభుత్వ పరంగా ఆశిస్తున్న సహాయాన్ని యాప్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు.ఇది అందరి బాధ్యత.బేషజాలాలకుతావులేకుండా సమర్ధవంతంగా డేటాను అప్ లోడ్ చేయాలన్నారు.క్లస్టర్లు శివశంకర్, డాక్టర్ గంట్ల చిన్నారావు యాప్ వినియోగంపై పవర్ ప్రెజెంటేషన్
చేసారు.ఈకార్యక్రమం ఆరంభానికి ముందు సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి యనమల దివ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ కుసుమంచి శోభారాణి,గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్, చొక్కా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం ప్రచార శిక్షణ...

అక్షరవిజేత,భీమవరం:
భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నాయకులకు ఇది మంచి ప్రభుత్వం గురించి అవగాహన శిక్షణసదస్సునిర్వహించారు. ఈసందర్భంగా తోట సీతా రామలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అంకుటిత దీక్ష పారదర్శక పాలనతో తొలి ఏడాది పూర్తయిందని జూలై 2వ తేదీ నుండి ప్రారంభించనున్న గడప గడపకు మంచి ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో అనుసరించవలసిన విది విధానాలు వివరించారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు నినాదంతో ఏడాదిలో పూర్తిచేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రానున్న కాలంలో అమలు చేయవలసిన ప్రణాళికలు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ ఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ వీరవాసరం భీమవరం మండలాల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ కోయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం శిక్షణ కోఆర్డినేటర్ పూడి నాగరాజు సంస్థాగత ఎన్నికల పరిశీలకులు జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగా శ్రీనివాస్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు సాల మల్లేశ్వరరావు టిడిపి నాయకులు సయ్యద్ నసీమాబేగం ఎండి షబీనా గంధం రాధ గంటా త్రిమూర్తులు విజ్జురోతు రాఘవులు బొక్క చంద్రమోహన్ పాల శ్రీరామదాస్ మాజీ కౌన్సిలర్లు గ్రామ వార్డు అధ్యక్ష కార్యదర్శులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతి

అక్షర విజేత యడ్లపాడు
మండలం లోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని నూతన బైపాస్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై టి. శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం బైపాస్ ప్రాంతములో వ్యక్తి మృతి చెందిన వార్త హైవే పెట్రోల్ వారి ద్వారా సమాచారం అందటంతో సంఘటన ప్రాంతాన్ని పరిశీలించామని,అయితే మాసిన బట్టలు, సరిఅయిన, అహారం, నీరు లేక పోవటంతో మృతి చెంది ఉంటాడని,ఈ ప్రాంతములోనే యాచక వత్తి నిర్వహించుతూ ఉంటాడని తెల్సిందని తెలిపారు. ఇతనికి సుమారు 50 సంవత్సరాల మధ్య వయస్సులో ఉంటాడని, ఈ ప్రాంతములోనూ సంచరించుతూ ఉంటాడని తెల్సిందన్నారు. మృతి పై కేసు నమోదు చేసి దర్యా నిర్వహించుతున్నామని, పంచనామ నిర్వహించి చిలకలూరిపేట మున్సిపాలిటీకి దహన సంఘ్కరణ నిమిత్తం అప్పగించటం జరిగిందన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ గ్రామ స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు

అక్షర విజేత, రామకుప్పం:
మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ గేర్నపల్లి గ్రామంలో నూతన కమిటీల కోసం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కోసం కుప్పం కో ఇంచార్జ్ వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ జూలై 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామంలోనూ కుల మతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు కిఅతీతంగా జరపాలని ప్రజలను ఆహ్వానించి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రజల కోసం రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగల సమాజ వర్గం కాకుండా సమాజంలో ఉన్నటువంటి అన్ని కులాలకు అతీతంగా ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్ వితంతువుల పెన్షన్ రేషన్ బియ్యం కోసం కాకుండా అన్ని అవినీతి నిరోధిక కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని తెలియజేశారు ఉద్యమం ప్రస్తావనం మరింత రెట్టింపుగా ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలోనూ ఎమ్మార్పీఎస్ జండాలను ఆవిష్కరించి సమాజంలో ఎమ్మార్పీఎస్ మరింత ముందుకు పోవాలని కార్యకర్తలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద మాదిగ,



మండల ప్రధాన కార్యదర్శి జయప్ప మాదిగ, హరి మాదిగ, శ్రీరామ్, మాదిగ, సుబ్రహ్మణ్యం వేణు ,గణేష్ ,రత్నప్ప, మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు పెద్దతన పాల్గొన్నారు.

# గోపాలపట్నం గ్రామంలో 41 లక్షల రూపాయలు ఖర్చుతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ దివ్య.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం, తొండంగి మండలం గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పల్లెసీమలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు. తొండంగిమండలం గోపాలపట్నం లో 41లక్షల వ్యయంతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసిప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ప్రజా అవసరాలను గుర్తించి తదనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఓవైపు మౌళిక వసతులు కల్పస్తూ మరో వైపు ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేత సుర్ల లోవరాజు,మండల నాయకులు చొక్కా అప్పారావు, చొక్కా కాశీ ,కొయ్యా కేశవ్, కాలిపోయిన చంద్రరావు, మాజీ సర్పంచ్ ఎడ్ల సూరిబాబు,ఎడ్ల నాగేశ్వర్రావు,చిట్టాశ్రీరామ సుబ్రహ్మణ్యం,ఎడ్ల వెంకటేశ్వరరావు,బెక్కం మురళి,కోడె గంగాధర్,ఇండిగబెల్లి చంటి,కుంద్రజపు మురళి,చిట్టా శ్రీనివాసరావు,ఎడ్ల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి సారథ్యంలో పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు.

## ..మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని - సాదా సీదాగా ముగిసిన మున్సిపల్ సాధారణ సమావేశం..

## - పట్టణంలో రోడ్ల మరమ్మతులు ,ప్యాచ్ వర్కులు చేపట్టండి...విజ్ఞప్తి చేసిన కౌన్సిలర్లు

అక్షర విజేత చిలకలూరిపేట
స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోనీ మైలవరపు గుండయ్య కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎజెండాలోని 37 అంశాలను కౌన్సిల్ సభ్యులు చర్చించిన అనంతరం ఆమోదం తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ వార్డుల పరిధిలోని అభివృద్ధి పనులు చేయాలని,సమస్యలను పరిష్కరించాలని అధికార ,ప్రతిపక్ష సభ్యులు సమావేశంలో అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు , ప్రధానంగా డ్రైన్లు, రోడ్లు నిర్మాణం వంటి సమస్యలు దీర్ఘకాలంగా చెప్తున్నామని వాటిని
పరిష్కరించాలని. టీడీపీ కౌన్సిలర్లు కూనల ప్రమీల. చెవిటి గంటి పార్వతి. కొత్త కుమారి. జంగా సుజాత,వైసీపీ కౌన్సిలర్లు కోట నాయక్, శ్రీ లక్ష్మీ లు కోరారు,
వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరావు
మాట్లాడుతూ పట్టణం నుండి వస్తున్న మురుగునీరు మా పంట పొలాలను కలుషితం చేస్తున్నాయి వాటినో నక్కవాగులోకి వెళ్ళే విధముగా కచ్చా కాల్వల్లోని పూడికలు తీయాలని,
వీలైనంత త్వరగా డ్రైనేజీ నిర్మాణం
చేపట్టాలని అధికారులను కోరారు..వైసీపీ కౌన్సిలర్ కోట నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సారు వార్డుకి 5,10 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు చేసుకోమని తెలిపి ఉన్నారు వాటి సంగతి ఏమిటి అని అధికారులను ప్రశ్నించారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ అమృత్ పథకం పరిస్థితి ఏమిటి, కళామందిర్ సెంటర్ లో ఉన్న షాపింగ్ కాంప్లెక్సు రూముల పరిస్థితి ఏమిటి అని అధికారులను సూటిగా ప్రశ్నించారు. పట్టణంలో త్రాగునీరు అందించే ఫైప్ లైన్ లికేజ్ లు మరమ్మతులు చేస్తున్న, పట్టణంలో విచ్చలవిడిగా త్రాగునీరు లీకులు ద్వారా వృధాగా మురికి కాల్వలో పోతున్నాయని అధికారులు దృష్టి కి తీసుకువచ్చారు. ఈ విషయం పై మున్సిపల్ డీ ఈ అబ్దుల్ రహీం సమాధానం ఇచ్చారు. అమృత్ పథకానికి సంబంధించి పైప్ లైన్లకు ఇంటర్ కనెక్షన్లు ఏర్పాటు చేయటంతో కొన్నిచోట్ల పైప్ లైన్లకు లీకూలు ఏర్పడుతున్నాయని వాటిని వెంటనే మరమ్మతులు చేపడుతున్నామని. నీరు వృధా కాకుండా లీకులు మరమ్మతులు చేసే బాధ్యత తీసుకుంటామని ఆయన తెలిపారు. పట్టణం లో త్రాగునీరు అందని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని బేరింగ్ మౌలాలి అధికారులను కోరారు. అదే విధముగా
అసిస్ట్ సంస్థ ద్వారా పట్టణంలో చేతి పంపులు వేయడం సంతోషం మని కౌన్సిలర్ లు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో రోడ్లు మరమ్మతులు ,ప్యాచ్ వర్కులు చేపట్టండి... పట్టణంలో ప్రధాన రహదారులు అన్ని గుంటలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ,
ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలు ప్రమాదాల గురై గాయాల పాలవుతున్నారని కావున రహదారుల్లో ఏర్పడిన గుంటల్లో మరమ్మత్తులు చేయాలని అదేవిధముగా పైపు లైన్ మరమ్మతులు చేపట్టిన ప్రాంతాల్లో సైతం రోడ్లు ప్యాచ్ వర్కులు చేపట్టండి అని కౌన్సిలర్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు.
ముఖ్యంగా చౌత్ర సెంటర్ నుండి
విజయ బ్యాంక్ వరకు ప్యాచ్ వర్కులు చేయాలని, వర్షా కాలం లో ఇబ్బందులు లేకుండా చూడాలని కౌన్సిలర్ ప్రమీల కోరారు. ఈ విషయం పై కమిషనర్ శ్రీహరి బాబు సమాధాన మిచ్చారు. ప్యాచ్ వర్కులు రెండు రోజుల లో చేయిస్తామని ఆయన తెలిపారు.
కొండ్రుపాడులో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని ,ఆరు నెలలనుంచి అడుగుతున్నా ఇంత వరకు చేయలేదని, వీధి దీపాలు వెలగడం



లేదని ఆ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత సభ దృష్టి కి తీసుకువచ్చారు. ఈ విషయల పై డి ఈ అబ్దుల్ రహీం సమాధాన మిచ్చారు. రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన లు సిద్ధం చేశామని తెలిపారు. విధి దీపాలు మరమ్మతులు చేయిస్తామని అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేస్తామని అని అన్నారు. తూర్పు దళిత వాడ లో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పట్టు కోవాలని కౌన్సిలర్ యడ్ల ఇందిరా సభ దృష్టి కి తీసుకువచ్చారు.
దీనిపై కమిషనర్ పీ. శ్రీ హరిబాబు సమాధానం ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ పట్టణ అభివృధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మన శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందిని త్వరలో పనులు చేపట్టటం జరుగుతుందని తెలియజేసి సమావేశం ముగిసినట్లు బెల్ కొట్టి ముగించారు

# అందరికీ ఆదర్శప్రాయుడు వీరానందం వార్డెన్

## పదవి విరమణ చేసిన వార్డెన్ ను సత్కరించిన సిబ్బంది, మిత్రులు

అక్షర విజేత,తాండూరు
గత 42 సంవత్సరాలుగా తన ఉద్యోగ ధర్మాన్ని సుదీర్ఘవంతంగా నిర్వహిస్తూ తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచి రాష్ట్ర జిల్లా స్థాయిలో ఎన్నో అవార్డులు పొందిన వికారాబాద్ జిల్లా తాండూరు బిసి బాలుర హాస్టల్ వార్డెన్ వీరానందం(ఏ ఎస్ డబ్ల్యూ) సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ హాస్టల్లో వార్డెన్లు,మెట్రిన్లు ఆయన మిత్రులు, బంధువులు ఘనంగా సత్కరించారు. బిసి సంక్షేమ శాఖ అధికారుల సిబ్బందితోపాటు ఆయన మిత్రులుఎస్, సుధాకర్ మెకానిక్, చందర్ ముదిరాజ్, పాపయ్య, రాములు, కె కృష్ణ ఎంసిటి, అంజయ్య, వడ్ల శ్రీనివాస్ ఎల్ఐసి, వడ్ల సత్యనారాయణ, పి సత్యం ఎలక్ట్రిషన్, శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. సంక్షేమ హాస్టల్లో వార్డెన్ గా, అధికారిగా విధి నిర్వహణలో చిత్తశుద్ధితో వీరానందం పని చేశారని కొనియాడారు.



# ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని బి వెంకటనారాయణ రెడ్డి దంపతులను శాలువతో సత్కరించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, నరేందర్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి.

## -టి యు ఎఫ్. ములుగు జిల్లా అధ్యక్షులు - మురహరి భిక్షపతి.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:
రాష్ట్ర ప్రభుత్వం తెలంగాన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెర వేర్చాలని డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు వద్ద ఉద్యమకారుల ఆధ్వర్యంలో చేపట్టిన శాంతి దీక్షలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఉద్యమకారుల ను అన్ని విధాలుగా ఆదుకుంటామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని అన్నారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమ కారుడికీ 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు,25000 రూపాయల పెన్షన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని అన్నారు. ప్రస్తుతం ఉద్యమ కారులను ప్రభుత్వ పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే హామీలను అమలు చేయక పోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గౌరవ అతిథిగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ సీపీఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని సంఘీభావం తెలిపారు. టి యు ఎఫ్. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముజాల భిక్షపతి,గౌరవ సలహాదారు సర్ధార్ పాషా,కోశాది కారి దర్శణాల సంజీవ,మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి,పత్తి గోపాల్ రెడ్డి,బోరాల రాజేశ్వర్ రావు, గుళ్లగట్టు సంజీవ, ,దగ్గు ప్రభాకర్ రావు, నర్ర భద్రయ్య, బోయిని సదయ్య, సాధం గట్టయ్య, అజ్మీరా నరేష్, గాదె శ్రీనివాస్, మెట్టు మల్లయ్య,జాజ నర్సింహులు,శెట్టి శ్రీధర్, గాజుల శ్రీనివాస్,,కదారి తిరుపతి,బైకాని ఒదేలు నూనె శ్రీనివాస్,ఈసం స్వరూప, నూనవత్ సమ్మక్క,బండి లక్ష్మి,సయ్యద్ సఫీయ,మాధరి లక్ష్మి,యాణాల ఉపేంద్ర,యాస కలమ్మ,సామ సరోజన,సామ సమ్మమ్మ,గుండు ఆరోజన, కాటూరి సుగుణ,ఎంకటి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

